# తొలకరి.


గ్రంథకర్తలు.

పింగళి లక్ష్మీకాంతం,

కాటూరి వెంకటేశ్వరరావు.


---


బందరు, కృష్ణాస్వదేశీ ముద్రాక్షరశాలయందు

ముద్రితము

1923.


---


పీరైటు రిజిష్టరు బడ ]


[ వెల రు. 0-8-0.

# సంక్రాంతి.

గీ॥ దినకరుఁడు కాంతుఁడై తోఁచె దినములింత
కుఱుచలయ్యెను జలిగాలిచుఱుకు హెచ్చెఁ
బొలములఁ జేల గురిడ్డివెన్నెలలలోనఁ
గుప్పలన్ నూర్చు కాపులు గొంతులెత్తి
పదములఁ బాడఁ దొడఁగిరి పచ్చపూల
జనుపచేలకు ముత్యాలసరులుగూర్చి
మిరపపండ్లకుఁ గుంకుమ మెరుపుఁదార్చి
బంతిపూవుల మొగము లల్లంతవిచ్చి
మనగృహమ్ముల ధాన్యసంపదలనిల్పి
సరసురాలైన పుష్యమాసమ్ము వచ్చె

కోడితో మేలుకొని తానమాఁడి నుదుటఁ
దిరుమణియుఁ దిరుచూర్ణముఁ దీర్చిదిద్ది
యొక్క కేలను దంబుఱ నొక్క కేలఁ
జిఱుతలంబూని నున్నని శిరముపైని
తొలఁగకుండ నక్షయపాత్ర నిలిపి మేలు
కొలుపులం బాడి వీధి వీధులనుదిరిగి
యనుపదమ్మను "రంగరంగా" యటంచుఁ
గడపగడపకునేగి భిక్షమ్ముఁ గొనుచుఁ
జేరవచ్చెను సాతాని జియ్యరదుగొ.

మేలుకొనుమమ్మ నాతల్లి ! మేలుకొనుము
తల్లివేసినముగ్గు చెదరకమున్నె
గొబ్బిళులు చెల్లితోఁబెట్టుకొందుగాని
బంతిపూవులు, ముద్దచేమంతిపూలు
చంద్రకాంతమ్ములును, సన్నజాజిపూలు
గోసి యొడినింపుకొని తెచ్చుకొందుగాని !
తల్లిరో ! దొడ్డిలోని సీతాఫలమ్ము
కోసియిచ్చెదరమ్మ కుంకుమముఁబసపు
గొబ్బెమకలంకరించి మ్రొక్కుదువుగాని,
నిన్నుదీవించు గొబ్బెమ్మ కన్నతల్లి !
తమ్ముడా ! రమ్ము గంగెద్దుదాసుడదుగొ;
వెండిబిళ్లలమొలత్రాడు దండకడెము
ముక్కునజా బైడికాడయూ మోమునందుఁ
బంగనామమ్ములును, వెంట గంగిరెద్దు,
చేతమునికోల తనపేరుసెప్పుచుండ
నూరినడువీధి నాడుచునుండెరమ్ము
డోళ్లచప్పుళ్ళు, మంగిలికోళ్లపాట
లడర శ్రీరామునకును సీతమ్మనిచ్చి
పెండ్లిఁగావింపుచుండె నా వేడ్కఁజూచి,
కానుకల నిచ్చిపత్తము కదలిరమ్ము!
"బసవనా ! పాలుద్రావెదో ? ప్రత్తివిత్తు
లేతినెదొ ?" యంచునడిగి గంగెద్దుచేతఁ
దలనుద్రిప్పించు వింతఁజూతమట్లరమ్ము !!

# సంక్రాంతి.

అన్నిపండువులందు ముఖ్యమిదిగాన
నత్తవారింటికేగుమో క్రొత్త పెండ్లి
కొమరుఁడా! యందునీకునెక్కుడు సుఖమ్ము
ముద్దుమరదలునీతోడ ముచ్చటాడు,
వదిన నీతోడమాటికి సరసలాడు,
గలవుదీరఁగనినుఁగాంచు తెరువులేక
తలుపుచాటునవనిలిచి నీ తరుణినిన్ను
నోరచూపులఁజూచి, యుబ్బూర్పులూచుఁ
జిత్తమును; నిన్నుఁజూచి యాచిగురుఁబోడి
పట్టజాలని సంతోషభరముచేత
నింటమాటికి నటునిటు నేగుచుండి,
ముగ్ధమోహన కళ్యాణమూర్తిఁ దోడ
సమయమగునెడ నీకు సాక్షాత్కరించు,
నత్తవారింటి విందులటన్న, భార్య
వాలుఁజూపుకోపులెకాని, వారుపెట్టు
పంచభక్ష్యమ్ము లనుకొని భ్రాంతిపడకు,
మూరివారలు నిన్నతిగౌరవమున,
మన్ననలు సల్పెదురు, నీదు మామకూడ
నడుగులకు నీకు భృత్యుఁడై మడుఁగులొత్తు,
నత్తవారింటికేగి రావయ్యనీవు.

వెలమదొరలార! రండు, మీ పెంచినట్టి
గొఱ్ఱెపోతులఁదెండు, మీకోడిపుంజు
కాలికిఁ గత్తిఁగట్టి పంతాలుపలికి

పౌరుషముఁ జూపరండు, పైపంచెములకు
సంచులందెండు, ఋణమిచ్చు సాహుకారి
వెదకబంపుఁడు, వడ్డికై పెఱవఁబోకుఁ
డింటిపేరును నిల్పుటయే ఘనమ్ము;

కుక్కుటమ! నీవు సుకృతివి, కోరియూరిని
బెట్టుకొన్నను జావు లభింప దుత్త
రాయణమ్మున, నీవు సంక్రాంతివేళఁ
గత్తిదెబ్బకు శిర మొగ్గి, కదననిహతు
లైన వీరులకే భోగ్యమై, తదన్య
దుర్లభంబగు దివిజేరుదువుగదన్న!

జమిలిపంబను విను గణాచారికిఁబలెఁ
దొలకరిజా మేఘగర్జనములను విను మ
యూరమున కట్లు దేహ మువ్పొంగు నీకుఁ
దోడి కుక్కుటములు కూయుజాడ వినిన.
ఆమనికిఁ గోకిలాంగన యాలరుభాతి,
మైమఱచిపోదు శిశిరాగమమున నీవు
మాటవెంబడి మాట రామానదేమొ?
పొమ్ము నిలువకు బరిమీద బొమ్మవిరిచి
నిలిచి కూయుము, నీమీద బలముఁజూప
పుంజొకటివచ్చు దానితోఁ బోరుచుండు
వేళ, వెనుకంజవైచి నిల్చెంచినట్టి
వానికపకీర్తిఁ దెచ్చి, యవ్వానిచేతఁ
దెబ్బలందిని బ్రతుకకు తివిరి చంపు

టొండె చచ్చుటయొండె చేయుదువుగాక.

విధివశమ్మున మా తెల్గువెలమదొరల
శౌర్యములువచ్చిడాగె, త్వచ్ఛరణాబద్ధ
ఖడ్గపుత్రికయం, దీవుగడనచేసి
పంచిపెట్టుము యశము నిన్బెంచినట్టి
దొరలకున్ కుక్కుటపు తోడ! మఱచినావ
నెఱుఁగుదువో? లేదో? కంఠముఁ దఱుగునట్టి
కత్తి కాలికిఁగలదంచు, నెత్తురట్లు
వఱదలైపాఱుచున్నను, వ్రాలిపోక
మెడనురిక్కించి రివ్వున మీఁదికెగిరి
కంఠమునఁదుదియూపుగలుగుదాకఁ
బోరి మడిసెదవో కోడిపుంజా తోడ!

పట్నమున విద్యఁగఱచెడిబాలకుండ!
పొత్తమున, కయ్యవారికి, బెత్తమునకు,
సలుపుదాస్యమ్మునుండి మోక్షమ్మునంది
చిన్ని చెల్లెలికిఁ బన్నె వన్నెగాజు
బొమ్మలఁగొని మీ గ్రామమునకుఁబొమ్ము,
చిన్నిచెల్లెలి ముచ్చటచెయిదములును,
నాటలాడంగ నిను బిల్చునట్టి తమ్ము
గుఱ్ఱువిసివింపులును, నూరి మఱ్ఱినీడ
జరుగు లోకవార్తాప్రశంసలును, వేచి
యుండె నానందవనధి నిన్నోలలార్పఁ
దేజమొదలిర నీవు సందీప్తి నొసఁగి

బుద్ధికి వికాస ముత్సాహమును ఘటింపఁ
దనివితీరంగ నచట స్వాతంత్ర్యవాయు
వులను బీల్చుచు మీపొలమ్ములను దిరిగి
చీకునుం జింత దిగఁద్రావి చిన్నవాఁడ!
జననియును, జన్మభూమియు స్వర్గసుఖముఁ
గ్రిందుపడఁ జేయునన వినుచుందువుగద
బాలుఁడా! చూచిరమ్ము మీపల్లెటూరు:—

బ్రాహ్మణుడ! రమ్ము; మకరసంక్రమణపుణ్య
కాలకూష్మాండదానముల్ గైకొనంగ,
సంతచెప్పు మీయేఁడు సంక్రాంతిపురుషు
డెక్కివచ్చెడి వాహన మేది? పుణ్య
గేహినీ! పెద్దరథమును, వాహనములు
వాకిటను ముగ్గుపెట్టుము; వేకువననె
కన్నెముత్తైదువలు మేలుకనుఁడు నేఁడు,
తలలనంటుకొనుఁడు, క్రొత్తలుగ వేష
ములను గైసేసికొనుఁడు; బొమ్మలకలంక
రించి పులగమ్మువే నివేదించి మీరు
కడుపునిండఁగ దిని యంత కలకలమని
నిలచియుండుఁడు మీరు వాకిళులయందు
వచ్చునీదారి బలిచక్రవర్తి నేఁడు
వరముల నొసంగ మీకు నవ్వారిగాఁగ
రండు మాయింటి కీరు పేరంటమునకు
బొమ్మలెత్తును మాపిల్ల యమ్మలార!

## సంక్రాంతి.

ముద్దచేమంతిపూవులు ముడిచినట్టి
జడలతోఁ గ్రొత్తవల్లెతో నడుగులఁబడి
చిందులంద్రొక్కు పరికిణీ చెలువుతోడఁ
గాళ్లఁ బారాణి; కాటుకఁ గన్నుఁగవను
దిద్దికొని మురిపెమ్మును ముద్దుఁదొలఁక
నగుమొగమ్ములతోడఁ గన్యకలు నీకు
నర్చలొసఁగఁగ నిలచి రీవరుగునపుడు
వచ్చిపోవమ్మ! మాయింటిపజ్జ కీవు
పరమకళ్యాణి! మాతల్లి! పౌష్యలక్ష్మి!—

## జొన్న చేను.

---

" కంకివెడలిన యాలేతకారుజొన్న
చేనుపైఁ బిట్టలందోలు చిన్నవాఁడ
దారిఁబోయెడు వారలఁ బారఁజూచి
విసరుమా! సుంత వడిసెల; వెనుకనదిగో
కంకితినుచున్నయడ గోరువంక — ఇంత
యాలసించిన నిలుచునా? చాలదూర
మెగిరిపోయినదప్పుడే — దిగకుమంచె
బెడ్డలను నీకు నేఁ దెచ్చిపెట్టుచుంటి: